




# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 02 జనవరి 2026 - పేజీలు 10


## నూతన సంవత్సరం కానుకగా రేషన్ కార్డుదారులకు గోధుమపిండి

– ఎమ్మెల్యే గల్లా మాధవి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో సివిల్ సప్లయ్స్ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధతో ప్రజలకు, ముఖ్యంగా పేదవారికి నిత్యావసర సరుకులు అందుబాటులో వుండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నాణ్యత కల్గిన గోధుమ పిండి కిలో రూ. 20/- లకు నూతన సంవత్సర కానుకగా ఇవ్వడం జరుగుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. మార్కెట్ ధర కిలో రూ. 65 నుండి 70 ల వరకు వున్నది. ఈ కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో శాసన సభ్యులు గళ్ళా మాధవి గురువారం నాయుడుపేట లోని 43 నెంబరు షాపు నందు కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీని ప్రారంభించారు. ఈ

వివరాలు 2 లో



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం 2026 వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ కు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఇతర అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, పలువురు అధికారులు, అనధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవకు జాయింట్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

నగర మేయర్ కోవెలమూడి రవీంద్రను కలిసిన నగర కమిషనర్, కార్పొరేటర్లు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం అశోక్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ నూతన

2 లో

## రాంగ్ డెసిషన్ షార్ట్ ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ

జనసేన నేత జొన్న రాజేష్ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం

మంగళగిరి, మేజర్ న్యూస్:హెల్మట్, సీట్ బెల్ట్ ఆవశ్యకతను తెలియజేస్తూ జనసేన యువనేత జొన్న రాజేష్ నిర్మించిన షార్ట్ ఫిలిం పోస్టర్ ను ఏపీ ఎమ్ ఎస్ ఐ డి సి ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు గురువారంమంగళగిరి లోని జనసేన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అంకితం చేస్తు నిర్మించిన షార్ట్ ఫిల్మ్ రాంగ్ డెసిషన్పేరుతో వస్తోందని అన్నారు. హెల్మట్ పెట్టుకోకపోవటం, సీట్ బెల్ట్ ధరించకపోవటం వల్ల జరిగే అనర్ధాలను షార్ట్ ఫిలిం రూపంలో చిత్రీకరించిన చిత్ర బృందాన్ని

2 లో

## గుంటూరు నగరాభివృద్ధి, సుందరీకరణ, సంక్షేమ కార్యక్రమాలకు కార్యాచరణ సిద్ధం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రానున్న కాలంలో నగరాభివృద్ధిపాటు సుందరీకరణ, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేశామని, గత ఏడాదిలో నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్ అందించిన సంపూర? మద్దతు ఈ ఏడాది మరింతగా కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ ని నగర పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులు కలిసి పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

2 లో

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు







# నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

మొదటి పేజీ తరువాయి

సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, సుఖ, శాంతులతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివ ృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని, గుంటూరు నగరంలో కూడా ఇప్పటికే సుమారు 550 కోట్ల రూపాయల అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే గుంటూరు నగరంలో దీర్ఘకాలంగా అపరిష్క ృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుట జరిగిందన్నారు. నగరంలో త్రాగు నీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించామని, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ, నగరాభి(వృద్ధికి అందరిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. రానున్న కాలంలో గుంటూరు నగరాభివ ృద్ధి మరింతగా క ృషి చేస్తామని తెలియచేశారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరం ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీక్యాంపు కార్యాలయం నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరిపారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజపల్లి వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గంధం సురేష్, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, చైర్మన్లు, కార్పొరేటర్లు, వివిధ గ్రామస్థాయి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంధులు, బదిరులతో నూతన సంవత్సర వేడుకలు చేసుకున్న కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను అంధులు, బదిరులతో ప్రారంభించి వారిలో స్ఫూర్తిని, మధురానుభూతిని నింపారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. బ్రాడిపేటపేటలో ఉన్న షిరిడీ సాయి దీనజనుల సేవా సమితి ఆశ్రమంలో బధిర విద్యార్థులకు నూతన సంవత్సరం సందర్భంగా దుప్పట్లు, పండ్లను గురువారం పంపిణీ చేశారు. బధిర విద్యార్థులతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటూ ఉల్లాసంగా గడిపారు. విద్యార్థుల చదువు, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జీవితంలో ఏమి కావాలని కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏమి కావాలో స్పష్టమైన కోరికతో దానిలో ఉన్నట్లు ప్రతి క్షణం ఊహించుకుంటూ ఉండటం వలన కలలు నిజమౌతాయని సూచించారు. ఆశయాలకు అనుగుణంగా కష్టపడాలని చెప్పారు. బధిర విద్యార్థులు ఆటోగ్రాఫ్ లు కోరగా వెంటనే వారి ఆశయాలను అడుగుతూ ఆటోగ్రాఫ్ లు ఇచ్చారు. విద్యార్థులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, తహసిల్దార్లు వెంకటేశ్వర రావు, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం కానుకగా రేషన్ కార్డుదారులకు గోధుమపిండి



మొదటి పేజీ తరువాయి

కార్యక్రమానికి 44 వ డివిజన్ వార్డు ప్రెసిడెంట్ గడ్డం భద్రయ్య, సివిల్ సప్లై స్ శాఖ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదకూరపాడు లో లూథరన్ చర్చి దేవాలయంలో జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సర పురస్కరించుకొని లూథరన్ చర్చి దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల్ల రమేష్,మాజీ ఎంపీపీ గళ్ళా బాబురావు, నీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ వడ్లమూడి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిమార్గంలో సన్మార్గం వైపున ప్రేమ అనురాగాలతో విశ్వాసంతో అందరూ కలిసిమెలిసి ఉండాలని లోక రక్షకుడైన ఏసుప్రభు దయాజాలి కలిగి ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.లూథరన్ చర్చి పాస్టర్ కిరణ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చర్చి ఆలయ కమిటీ నిర్వాహకులు కామేశ్వరరావు,గోగులపాడు వెంకటేశ్వరరావు, సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 38రాంగ్ డెసిషన్ షార్ట్ ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ




మొదటి పేజీ తరువాయి

ప్రత్యేకంగా అభినందించారు.సినిమా ప్రొడ్యూసర్, జనసేన యువనేత జొన్న రాజేష్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి వుండాలన్న పవన్ కళ్యాణ్ సూచనలే ఆదర్శంగా ప్రజలలో అవగాహన కల్గించేందుకు తమవంతు బాధ్యతగా ఈ చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ ,నటుడు పవన్ లావురి,అసిస్టెంట్ డైరెక్టర్ డీకే బుడ్డు, స్టోరీ, స్క్రీన్ ప్లే, నటుడు దినేష్ కంద్రకుంట,నటి నటులు మౌనిక,శశి రాజు,కోటేశ్వరి,పండు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరాభివృద్ధి, సుందరీకరణ, సంక్షేమ కార్యక్రమాలకు కార్యాచరణ సిద్ధం

మొదటి పేజీ తరువాయి

కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని స్వచ్ఛ, సుందర, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దుకోవడానికి అందరీ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గత ఏడాది ప్రతి ఒక్కరి సహకారంతో చేపట్టిన పలు సంస్కరణల ఫలితంగా జాతీయ స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థ మెరుగైన స్థానాన్ని సాధించిందన్నారు. రానున్న కాలంలో మరింతగా క ృషి చేస్తామని జిఎంసి తరుపున హామీ ఇస్తున్నామ న్నారు. అలాగే ఈ నెలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా, ప్రస్తుత తరానికి నాటి పండుగల ప్రాశస్త్యం తెలిసేలా నిర్వహించనున్నామని తెలిపారు.











గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నగర కమిషనర్ పులి శ్రీనివాసులు.

# 2న రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు, జిల్లా కలెక్టర్ మేజర్ న్యూస్:** రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 2వ తేదీన ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవరి 9వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజ ముద్రతో రూపొందించిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనవరి 2వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఎస్. ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తారని తెలిపారు. మండల స్థాయిలో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లో గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేస్తారని చెప్పారు. జిల్లాలో మొత్తం 35,690 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందని వివరించారు. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి మేడికొండూరు మండలం డోకిపర్రు, వరగాని గ్రామాలలో, వట్టి చెరుకూరు మండలం అనంతవరప్పాడు, ప్రత్తిపాడు మండలం కొండపాడు, దుగ్గిరాల మండలం చినపాలెం, చేబ్రోలు మండలం మేసరగడ్డ అనిత వరం, తెనాలి మండలం దేవరపల్లి సిరి గ్రామాల్లో జరుగుతుందన్నారు. 3వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం పాలడుగు, వట్టి చెరుకూరు మండలం గారపాడు, ప్రత్తిపాడు మండలం కొండ జాగర్లమూడి, పెదనందిపాడు మండలం రావిపాడు, దుగ్గిరాల మండలం డీపీ అగ్రహారం, చింతలపూడి, తెనాలి మండలం నందివెలుగు గ్రామాల్లో జరుగుతుందన్నారు. 5వ తేదీ ఉదయం 10 గంటల నుండి వట్టి చెరుకూరు మండలం ముట్లూరు, కారంపూడిపాడు., ప్రత్తిపాడు మండలంగొట్టిపాడు గ్రామాల్లో జరుగుతుందని చెప్పారు. 6వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం విషదాల, మధ్యాహ్నం 2 గంటల నుండి వెలవర్తిపాడు., వట్టి చెరుకూరు మండలంలో ఉదయం 10 గంటల నుండి లేమల్లెపాడు, వట్టి చెరుకూరు, ప్రత్తిపాడు మండలం ఈదులపాడు, పెదనందిపాడు మండలం రాజుపాలెం., దుగ్గిరాల మండలం తుమ్మపూడి, తెనాలి మండలం పినపాడు గ్రామాల్లో జరుగుతుందన్నారు. 7వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం సిరిపురం, వట్టి చెరుకూరు మండలం చామల్లపాడు, ప్రత్తిపాడు మండలం గనికపాడు, దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామాల్లో జరుగుతుందని తెలిపారు. 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం కొర్రపాడు, వట్టి చెరుకూరు మండలం యామర్రు, పెదనందిపాడు మండలం ఉప్పలపాడు, దుగ్గిరాల మండలం కొండూరు, తెనాలి మండలం సంగం జాగర్లమూడి గ్రామాల్లో జరుగుతుందన్నారు. 9వ తేదీన మేడికొండూరు మండలం మంగళగిరిపాడు, పొనుగుపాడు కంర్రిక, పొట్లపాడు., వట్టి చెరుకూరు మండలం కుర్నూతల, దుగ్గిరాల మండలం శ ృంగారపాడు గ్రామాల్లో జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని తమ పట్టాలను పొందాలని కోరారు.



# రహదారి నిబంధనలను విధిగా పాటించాలి

## – రహదారి భద్రత వారోత్సవాల పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించి, పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి1 నుంచి నుండి 31 వరకు జరుగుతాయని, నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ సీతారామీ రెడ్డి, ఆర్.టి.ఏ శ్రీహరి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

### ఇందిరానగర్ యూపీహెచ్ సీ లో..

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిగణపతి నగర్ లోని ఇందిరానగర్ యుపిహెచ్ సీ లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యూపీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ పరుచూరి అనూష కేకు కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... యూపీహెచ్ సీ వైద్య సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందిరానగర్ యూపీహెచ్ సీ కి ఇంతటి ప్రత్యేకత తో పాటు పలు అవార్డులు రావడానికి వెనుక ఎంతో మంది కృషి ఉందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇందిరానగర్ యూపీహెచ్ సీకి అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని కొనియాడారు. రాష్ట్ర, జిల్లా అధికారులు, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి, నగర కమిషనర్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల గార్లు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మీడియా మిత్రులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఇందిరానగర్ యూపీహెచ్ సీ కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ లిఖిత్, డాక్టర్ జతా రామ్, సి హెచ్ ఓ వెంకటరమణ తో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయంలో...

నగరంలోని పాత బస్టాండ్ సెంటర్ లో గల గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మొహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఇబ్రహీం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ గారు మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. నూతన సంవత్సరం సందర్భంగా లోకేష్ గారికి, మైనార్టీ నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ నాయకులు గల్ఫ్ సుభాని, మస్తాన్ వలి, నాగుల్ మీరా, చాన్ బాషా, మస్తాన్ వలి, అన్వర్, బషీద్, శాలిమర్ బాషా షరీఫ్, బాషా వలి, గౌస్, అంజాద్ బాషా బాబీ, జమ్ముల శ్రీనివాసరావు, గుడిపాటి అర్జునరావు, సయ్యద్ షరీఫ్, డి వెంకటేశ్వరరావు, న్యాయవాదులు జవ్వాది విజయ్ కుమార్, శ్రీ భాష్యం రంగనాథ్, జావిద్, బ్రదర్స్ నజీర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో..

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోతినేని ని పలువురు నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ శ్రీనివాసరావు, నాయకులు పోతినేని ని శాలువాతో సత్కరించి, బొకే అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికలలో పోతినేని జిల్లాలో టీడీపీ గెలుపుకు, నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ విజయానికి అహర్నిశలు పనిచేశారన్నారు. ఈ నూతన సంవత్సరంలో పోతినేని ని సేవలను పార్టీ గుర్తించి మంచి ఉన్నత పదవితో గౌరవించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుఖమంచి గిరిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ హన్నన్, తెలుగు యువత నాయకులు షేక్ ఇంతియాజ్, షేక్ షహేన్షా తదితరులు పోతినేనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

### జనసేన పార్టీ నేతల ఆధ్వర్యంలో..



నియోజకవర్గ జనసేన పార్టీ నేత కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు గురువారం ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆప్కో మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు గంజి చిరంజీవిని కలసి పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు త్వరలోనే ప్రారంభం కానుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం పై జనసేన కార్యకర్తలను గ్రామస్థాయిలో చైతన్యవంతులను చేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ తిరుమల శెట్టి మురళీకృష్ణ, కాజ గ్రామ శివాలయం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చెన్నం వీరాంజనేయులు, చెన్నం సురేష్, ఆర్ల బాజి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ పద్మశాలీయ బహూత్తమసంఘం ఆధ్వర్యంలో..

మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్థానిక రాజీవ్ సెంటర్ సమీపంలోని దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలో గల సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు చింతక్రింది కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, సహాయ కార్యదర్శులు రామనాథం పూర్ణచంద్రరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, వంగర పెదలక్ష్మయ్య, సభ్యులు బిట్రా భాస్కరరావు, సందుపట్ల భూపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం అధ్యక్షుడు చింతక్రింది కనకయ్య... సంఘ ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అలాగే, పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం నిర్వహణలో శ్రీ భద్రావతి సమేత శ్రీభావనారుషివారి దేవస్థానంలో నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. శ్రీభద్రావతిసమేత శ్రీ భావనారుషిస్వామివార్ల కళ్యాణమండపంలో అన్ని వసతులు ఉన్నాయని వారు తెలియజేస్తూ మంగళగిరి నగర, పరిసర గ్రామాల ప్రజలు శుభకార్యములకు నిర్వహించుకోవాలని కోరారు.

### షైన్ ఆనంద శరణాలయంలో..

చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ సుంకర చరణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 2026 నూతన సంవత్సర కేక్ ను అడ్వకేట్ సుంకర, ఏపీఎస్పీ రిటైర్డ్ ఆర్ఐ తాటి కృష్ణారావు నాయుడు కట్ చేశారు. బాల బాలికలకు కేక్, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం కృష్ణారావు నాయుడు మాట్లాడారు. పిల్లలకు ఇష్టమైన నూతన సంవత్సర వేడుకలను అడ్వకేట్ చరణ్ శరణాలయం బాల బాలికల మధ్య జరపటం అభినందనీయమన్నారు. పిల్లలకు తల్లిదండ్రుల సమక్షంలో వేడుకలను జరుపుకోలేకపోయామనే నిరాశ ఈ వేడుకల వలన దూరమవుతుందన్నారు. తమ వృత్తిని కొనసాగించుకుంటూ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు చేస్తున్న చరణ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు సుంకర చిన్న సుబ్బారావు, ఆకురాతి సత్యనారాయణ, లింగినేని వెంకట రామారావు, బాపనపల్లి యశ్వంత్ బాబు, షైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు శ్రీమతి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా అధికారులను కలిసి డైరీ ఆవిష్కరించిన ఏపీఎన్‌జిఓ సంఘం నేతలు





**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం సందరరేగా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి ఏ.శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ నేత ృత్వంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు, మహిళా వింగ్ సభ్యులు గుంటూరు నందు వివిధ కార్యాలయాల అధికారులను గురువారం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏపీ ఎన్ జి ఓ సంఘ డైరీని అందజేసినారు. మొదటిగా వారు జిల్లా కలెక్టర్ , మాజిస్ట్రేట్ , షేక్ తమీం అన్సారియాని కలసి శుభాకాంక్షలు తెలియజేసి సంఘ డైరీ ని అందించినారు. తరువాత జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ వాత్సవని, ఖాదర్ వలీని, గుంటూరు జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ చంద్రశేఖర్ రెడ్డిని, జిల్లా వ్యవసాయాధికారిణి ఎం పద్మావతి ని, మెడికల్ అండ్ హెల్త్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభా రాణిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె విజయలక్ష్మిని, జిల్లా మలేరియా అధికారి కె సుబ్బరాయణం ని, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ బి శ్యాంప్రసాద్ ని, ఎస్ ఈ ఇరిగేషన్ సర్కిల్ వెంకట్ రత్నంని పలు అధికారులను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు ఉద్యోగులు రాష్ట్ర అభివ ృద్ధిలో కీలక భాగస్వామ్యం వహించి రాష్ట్రం శరవేగంగా అభివ ృద్ధి చెందునట్లు కృషి చేయాలని, అలాగే ఉద్యోగుల సమస్యలు ఆకాంక్షలు ఈ నూతన సంవత్సరములో నెరవేరునని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం ఎన్జీవో హోం నందు నూతన సంవత్సర సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగుల సంఘ టేబుల్ క్యాలెండర్ లను, ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి గోపీచందు లు ఎన్జిజీవో జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు ద్వారా ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో గుంటూరు నగర శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ పి ఎస్ సూరి, కళ్యాణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, బి కృష? కిషోర్ ,జానీ బాషా, కె.విజయ్, విమెన్ వింగ్ సభ్యులు వాణి, విజయలక్ష్మి, ఇతర కార్యవర్గ సభ్యులు అనిల్, పాల్ ప్రసాద్, నరసింహారావు, శ్రీనివాసరావు, దుర్గారావు, అంకమ్మరావు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ, విజ్ఞాన్స్ జూనియర్ కాలేజీల విద్యార్థుల ఆధ్వర్యంలో గురు వారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోటి ఆశలు, కొత్త సంకల్పంతో నూతన సంవత్సరానికి హ ృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు సరికొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. నూతన టెక్నాలజీలపై అవగాహన పెంచుకున్న విద్యార్థులకే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2026 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని విద్యార్థులు కష్టమైన లక్ష్యాలను ఎంచుకుని, వాటిని సాధించేందుకు పట్టుదలతో క ృషి చేయాలన్నారు. పరిశోధనాత్మక ఆలోచనలు, వినూత్న ద ృక్పథంతో కూడిన విద్యే యువతను వెలుగులోకి తీసుకు వస్తుందని తెలిపారు. విద్యార్థులతో 2026 సంవత్సరానికి గాను సంకల్ప ప్రతిజ్ఞ చేయించి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కేక్‌ను కట్ చేసి విద్యార్థులతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ. శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే. మోహన్ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా గ్రంధాల సంస్థ గుంటూరు చైర్ పర్సన్ భీమినేని వందనాదేవి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మెంబర్ మగతాల పద్మజా, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అద్యక్షుడు కంపా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జమ్ముల వెంకటేశ్వరరావు అసోసియేట్ అధ్యక్షులు మల్లంపాటి సీతారామయ్య నూతన సంవత్సరం సందరరేగా మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ సందరరేగా ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ వందనా దేవి గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ పోస్టరును ఆవిష్కరించడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నూతన కొత్త ఒరవడితో పని చేసి, గ్రంథాలయాలు అభివ ృద్ధి కి పాటు పడాలని నేతలు కోరారు.



# రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**– కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**





**పెదకాకాని మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరగాలని కోరారు గురువారం నూతన సంవత్సర వేడుకలలో కేంద్రమంత్రి పాల్గొన్నారు పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి సత్యనారాయణ సరస్వతీ ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు కూరపాటి సరస్వతి పెదకాకాని మండల మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ పెదకాకాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యోహాన్ వెనిగండ్ల తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు చుక్కారావు లు నూతన సంవత్సర కేకును పెమ్మసాని చంద్రశేఖర్ చేత కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ సందర్భంగా ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని ఆకాంక్షించే కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి పనులు అభినందనీయమని అన్నారు కేంద్ర మంత్రి సహకారంతో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు నూతన సంవత్సరంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మరిన్ని కేంద్ర ప్రభుత్వం నిధులు రాష్ట్రానికి మంజూరయ్యే విధంగా కృషి చేస్తారని ఆకాంక్షించారు సరస్వతి ఫౌండేషన్ చైర్మన్ కూరపాటి సరస్వతి మాట్లాడుతూ కేంద్ర మంత్రి పెమసాని చంద్రశేఖర్ పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగడం అభినందనీయమని అన్నారు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను దుస్సాల్వా తో సత్కరించి పూలమాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచారు.

# జనవరి 19 గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికలు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఏపీ ఎన్జీజివోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ గుంటూరు జిల్లాకు ఎన్నికల నిర్వహించుటకు ఎన్ని అధికారిగా కిలారు జగదీస్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వారిని ఎన్నికల అధికారిగా నియ మించాగా, వారు గుంటూరు జిల్లా శాఖకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినారు.ఈ షెడ్యూల్ ప్రకారం జిల్లా శాఖలోని అధ్యక్ష కార్యదర్శులతో సహా 17 పోస్టులకు జనవరి 4 న నామినేషన్ స్వీకరణ, జనవరి 19న ఓటింగ్ నిర్వహించబడునని ఎన్నికల అధికారి తెలిపినారు. ఈ ఎన్నికల నందు గుంటూరు సిటీ, ప్రతిపాడు, దుగ్గిరాల, అమరావతి, మంగళగిరి, తెనాలి, పొన్నూరు తాలూకా యూనిట్లకు చెందిన 256 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఏపీ ఎన్జీ జిఓ సంఘం, గుంటూరు జిల్లా శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపినారు.

# నరసరావుపేట 2047' డిసెంబర్ 2025 బులెటిన్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ సమగ్ర అభివ ృద్ధిని మరియు గత నెలలో చేపట్టిన వివిధ ప్రజాహిత కార్యక్రమాలను ప్రతిబింబించే 'డిసెంబర్ 2025 బులెటిన్'ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అధికారికంగా విడుదల చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మధులత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివ ృద్ధి ప్రణాళిక యంగ్ ప్రొఫెషనల్ పి. వెంకటరావు, మరియు (కన్స్టిట్యూయన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) బృందం సభ్యులు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివ ృద్ధి లక్ష్యాలను చేరుకోవ డంలో యువ నిపుణుల భాగస్వామ్యం అభినందనీయమ ని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఆహారం మిగిలి ఉంటే వృధా చేయకండి



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ఫంక్షన్ ఏదైనా ఆహారం మిగిలి ఉంటే వ ృధా చేయవద్దని పేదల ఆకలి తీర్చడం కోసం నిరంతరం ప్రయత్నం చేస్తుంటామని సేవా కార్యక్రమాల తోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని జన చైతన్య సమితి స్వఛరేద సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు.పెదకూరపాడు డిటిడిసి కొరియర్ నిర్వహకులు మధు, భాష నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేదలకు పెట్టేందుకు వండించిన చికెన్, మటన్ దమ్ బిర్యానిని పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు బుడగ జంగాల కాలనీలో బుధవారం జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందరరేగా సాంబశివరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పేదలకు పెట్టేందుకు భోజనం సిద్ధం చేసిన మధు,భాష అభినందనీయులు అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, ఇరానీ,బాలు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు గోధుమపిండి ప్యాకెట్లు

**– జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డి ఎస్ ఓ కోమలి పద్మ**




**గుంటూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం వారు రేషన్ కార్డుదారులకు జనవరి – 2026 మాసంనకు విడుదల చేసిన "చెక్కి" గోధుమపిండి ప్యాకెట్లను, గురువారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ (పౌరసరఫరాలు) ఆశుతోష్ శ్రీవాస్తవ వారిచే గుంటూరు నగరంలోని రేషన్ షాప్ నెంబర్ 0781163 వద్ద కార్డుదారులకు పంపిణీ ప్రారంభించినారు. గుంటూరు నగరంలోని 200 రేషన్ దుకాణములలో ఒక్క షాప్ నకు 300 ప్యాకెట్లు చొప్పున "చెక్కి" గోధుమపిండిని అందుబాటులో ఉంచడమైనది. కావున నగరంలోని కార్డుదారులకు, ముందు వచ్చిన వారికి ముందు ఇచ్చు విధముగా చెక్కి గోధుమపిండి ప్యాకెట్లను ఒక కార్డు కి ఒక ప్యాకెట్ (1 కేజీ) చొప్పున 20 రూపాయలు చెల్లించి పొందగలరు. ఈ అవకాశమును వినియోగించు కోనవలసినదిగా గుంటూరు నగరంలోని కార్డుదారులను కోరడమైనది.

## కారంపూడిలో ట్రక్ బోల్తా ఇద్దరు మృతి




**కారంపూడి మేజర్ న్యూస్ :** కారంపూడి మండలం పెదకొదమ గుండ్ల గ్రామ పరిధిలో బ్రహ్మనాయుడు కాలనీ సమీపంలో పచ్చిమిర్చి లోడుతో వెళ్తున్న మినీ ట్రక్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒప్పిచర్ల గ్రామానికి చెందిన మొగిలి సైదులు (43), షేక్ సమీర్ (19) మృతిచెందారు. సెల్ఫోన్ మాట్లాడుతూ... రివర్స్ చేయడంతో గుంతలు గమనించక ట్రక్ అదుపుతప్పినట్లు స్థానికులు తెలిపారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఘటనపై కారంపూడి ఎస్ఐ వాసు దర్యాప్తు చేపట్టారు.

## కారంపూడి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కారంపూడి మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కారంపూడి మండల ప్రజలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కారంపూడి మండల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత మేలు చేయనున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారం, ఐక్యతతోనే ప్రాంత సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు నింపాలని కోరుకుంటూ మరోసారి కారంపూడి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. **– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**కారంపూడి మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పంగులూరి అంజయ్య ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే పార్టీ మరింత బలపడుతుందని, ప్రతి కార్యకర్త ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో ఆశలు, అవకాశాలు నింపాలని కోరుకుంటూ పంగులూరి అంజయ్య తన సందేశాన్ని ముగించారు. **– పంగులూరి అంజయ్య**



**కారంపూడి మేజర్ న్యూస్ :** కారంపూడి మండల ప్రజలకు చప్పిడి రాము నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కారంపూడి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని చప్పిడి రాము తెలిపారు. **– చప్పిడి రాము**

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన



**కారంపూడి మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కారంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కొత్త క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు చేసిన సేవలను, నాయకుల ఆశయాలను ప్రతిబింబించేలా క్యాలెండర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో ప్రజల మధ్య ఉండి సేవలు అందిస్తామని కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కురగల్లు పీఏసీఎస్ నిధుల దుర్వినియోగం కేసులో యర్రబాలెం పీఏసీఎస్ సీఈఓ అరెస్ట్



– గుమస్తా నుంచి సీఈఓ గా ఎదిగి రైతులను మోసగించిన వైనం
– కేసు వివరాలు వెల్లడించిన సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదనరావు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)నిధుల దుర్వినియోగం కేసులో మరో నిందితుడిని గుంటూరు జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ కేసులో కురగల్లు సీఈవో రాయల రమేష్ బాబును అరెస్టు చేసిన విషయం విదితమే. సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదన రావు కేసుకు సంబంధించిన వివరాలను గురువారం మీడియాకు వెల్లడించారు. మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈ ఓ)రాయల రమేష్ బాబు మరికొంత మంది ఉద్యోగులతో కలసి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతూ సొసైటీ డిపాజిటర్ల నుండి డిపాజిట్లు సేకరించి వారికి నకిలీ బాండ్లను జారీ చేసి వాటినే ఒరిజినల్ బాండ్లుగా నమ్మించి డిపాజిటర్లకు తామే నేరుగా వడ్డీని చెల్లిస్తూ... డబ్బును బ్యాంకులో జమ చేయకుండా ఆ నిధులను దారి మళ్ళించి 72 మంది డిపాజిటర్ల వద్ద నుంచి రూ. 8,50,93,947 లు స్వాహా చేశారు. కురగల్లు పీఏసీఎస్‌లో 112 నకిలీ డిపాజిట్ బాండ్లను జారీ చేసి రైతులను మోసగించారనిపీఏసీఎస్ చైర్మన్ శీలం గోపయ్య మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పట్లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును గుంటూరు సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదనరావు దర్యాప్తు చేపట్టారు. నిధుల దుర్వినియోగం వ్యవహారంలో కురగల్లు సీఈవో రాయల రమేష్ బాబు తో పాటు యర్రబాలెం పీఏసీఎస్ సీఈవో తాడిబోయిన శ్రీకాంత్ పాత్ర కూడా ఉందని నిర్ధారించుకొని అతని కదలికలపై నిఘా ఉంచి బుధవారం మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. తీగలాగితే డొంక కదిలింది... మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన తాడిబోయిన శ్రీకాంత్ 2012 సంవత్సరం జులై నెలలో కురగల్లు పీఏసీఎస్ లో టెంపరరీ గుమస్తాగా నెలకు రూ. 3వేల జీతంపై చేరాడు. కురగల్లు పీఏసీఎస్ సీఈవో రాయల రమేష్ బాబుతో పాటు మరికొంతమందితో కుమ్మక్కై దొంగ లెక్కలు రాస్తూ అదే పీఏసీఎస్ లో పర్మినెంట్ గుమస్తాగా పదోన్నతి పొందాడు. సొసైటీ నియమాల ప్రకారం సొసైటీ లో డిపాజిట్ దారులు డబ్బులు జమ చేసినప్పుడు డిపాజిట్ దారులకు ఇచ్చే బాండ్లపై అతను, సీఈవో సంతకాలు చేసి ఇవ్వాల్సి ఉంది. కానీ గుమస్తా శ్రీకాంత్ ఎప్పుడూ బాండ్లపై సంతకాలు చేయలేదు. డిపాజిట్ దారులు డిపాజిట్ చేయటానికి వచ్చినప్పుడు వారి నుండి డబ్బులు తీసుకుని ఆ డబ్బులను సీఈఓ కు అప్పగించి ఆ వివరాలు క్యాష్ బుక్ లో నమోదు చేయకుండా సాధారణ డైరీలో నమోదు చేశాడు. ఇది మోసం అని తెలిసి కూడా సొసైటీని అద్దుపెట్టుకుని ఈ మొత్తం వ్యవహారంలో నిందితులు ఒక పథకం ప్రకారం కుమ్మక్కై రైతులకు నకిలీ బాండ్లు ఇచ్చి వారికి నమ్మకద్రోహం చేసి వారి నుండి వసూలు చేసిన సొమ్మును దారి మళ్ళించి వారి అవసరాలకు వాడుకుని దుర్వినియోగం చేసినట్లు సీసీఎస్ డీఎస్పీ మధుసూదనరావు తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి పాత్ర ఉన్నదన్న దానిపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

### ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు శాతం పెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ ప్రచురించిన యుటిఎఫ్ జిల్లా క్యాలెండర్,డైరీ లను గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని కోరారు. నూతన సంవత్సరం ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కారం కావాలని, కూటమి ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. యుటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దుకూరి మోహన రావు క్యాలెండర్ తో పాటు యుటిఎఫ్ ప్రచురించిన డైరీలో ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ తో పాటు విద్యా సంబంధ సంపూర్ణ సమాచారం ఉంటుంద న్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం యుటిఎఫ్ అన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సీ,ఐఆర్ సాధన, రావాల్సిన ఆర్థిక బకాయిల సాధన కోసం యుటిఎఫ్ అగ్రభాగాన ఉండి కలిసొచ్చే ఉపా ధ్యాయ సంఘాలను ఏకం చేసి పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడానికి యుటిఎఫ్ కృషి చేస్తుందన్నా రు. సహాధ్యక్షులు జెవిడి నాయక్,ఏ. భాగేశ్వరి దేవి,కోశాధికారి ఎం.రవి బాబు, జిల్లా కార్య దర్శులు ఉషా శౌరి రాణి,ఎం. రామాంజనేయు లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ అజయ్ కుమార్, జి.ఆంజనేయులు మెంబర్, సౌహార్ద్ర ప్రతినిధిటి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సుంద రావు, నరసరావుపేట ప్రాంతీయ శాఖల బాధ్యులు ఈపూరు , ముప్పాళ్ళ మండల బాధ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కృష్ణం శెట్టి గోవిందరావు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ని అలాగే నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుని నరసరావుపేట పార్లమెంటు క్రౌడ్ మూలింగు సభ్యులు కిలారి వెంకట రోశయ్య ని కలిసి నూతన సంవత్సర సందర్భంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజే యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సరావుపేట మండల అధ్యక్షులు కిష్ణంశెట్టి గోవిందరావు, మండల సెక్రెటరీ చింతా నాగరాజు కొమ్మవరపు రామాంజనేయులు తోట వెంకటేశ్వర పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో నూతన సంవత్సర సంబరాలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో గురువారం నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి. వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్, ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ విజయ్ (ఇల్లినాయిస్ యూనివర్సిటీ, అమెరికా) న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి ఉద్యోగులు, ప్రొఫెసర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ఉద్యోగులందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని, కోరుకున్న లక్ష్యాలను చేరుకోవాలని వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మానవ వనరుల విభాగం ఏర్పాటు చేసిన లక్కీ డిప్ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రొఫెసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్కీ డిప్ మొదటి విజేతగా ఎంపికైన అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి సురేష్, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన రాహుల్, శ్రీకాంత్ లకు వీసి సతీష్ కుమార్, డాక్టర్ విజయ్, రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్లు ప్రత్యేక బహుమతులను అందజేశారు. అనంతరం ఉద్యోగులందరూ స్వీట్లు అందుకుని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ వినాయక్, డైరెక్టర్లు ఐజాక్ సామల జెరార్డ్, పంకజ్ బల్వేరియా, మేజర్ జనరల్ గుర్ స్పింగ్ నారంగ్, విరాజి కౌల్, శ్రీనివాసన్ తిరుమలై, డాక్టర్ యలంపల్లి శివశంకర్, వెంకటేశ్వరన్ రామమూర్తి, శివరంగన్, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.



# మీ అభిమానం అనంతం, నా గుండెల్లో పదిలం - ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలుపోటెత్తిన పార్టీ శ్రేణులు - పోటీలు పడిన అభిమానులు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** “కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా ఇటు పార్టీ శ్రేణులు అటు అభిమానులు నాపట్ల చూపిస్తున్న అనంతమైన ఆదరాభిమానాలకు ఆకాశమే హద్దు. దీని గురించి డైరీలో రాసుకోను. ఫొటోలు, వీడియోల రూపంలో భద్రపరుచుకోను. ఎందుకంటే డైరీ చిరిగిపోవచ్చు. ఫొటోలు, వీడియోలు కాలిపోవచ్చు. అందుకే నాలో ఊపిరి ఉన్నన్నాళ్ళు నా గుండెల్లో పదిలంగా దాచుకుంటాను.“ అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సమాజ హితాన్ని కాంక్షిస్తూ సర్వమత ప్రార్ధనలు జరిగాయి. తర్వాత పలువురు నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ళ తన రాజకీయ జీవితంలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి నన్నింతవాడ్ని చేసి, నాపట్ల మీరు చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత అనురాగాలను చూస్తుంటే మనది జన్మజన్మల సంబంధంలా అనిపిస్తుందని తెలిపారు. రక్తం పంచుకుంటే ఒకరో ఇద్దరో తోబుట్టువులు ఉండే వారని.. రక్తం పంచుకోకపోయినా వేలాది మందిని సొంతం చేసుకున్న తనంత అదృష్టవంతులు గుంటూరులో ఎవరూ లేరని.. స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన కుటుంబమైతే మీరంతా నా కుటుంబ సభ్యులని ఆయన తేల్చి చెప్పారు. ఇలా రెండు మూడు మాటలు చెబితేనో.. నాలుగైదు పనులు చేస్తేనో.. మీ రుణం తీరేది కాదని.. అందుకే మీలో ఒకడిగా.. మీ కుటుంబ సభ్యుడిలా కొనసాగుతానని ఆయన ప్రకటించారు. ఏదో సెంట్రల్ ఆఫీసులో ఉంటున్నారులే.. ఇక గుంటూరుతో ఆయనకు పనేముందిలే.. అని ఎవరైనా అనుకుంటే అది పొరపాటని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ ఉన్నా తన వైఖరి ఎప్పుడూ ఒకేలా ఉంటుందని తెలిపారు. సామాన్య కార్యకర్తలా నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అడుగు జాడల్లో నడిచినా.. శాసనమండలి సభ్యుడిలా నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అడుగులో అడుగేసినా.. అదే ఉత్సాహం - అదే ఊపు చివరి వరకూ ఉంటాయని స్పష్టం చేశారు. పార్టీ జెండా భుజాన మోస్తూ.. వాడవాడల్లో తిరిగేందుకు సదా సిద్ధంగా ఉంటానన్నారు. జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ క్రమంలో అందరొక్కటై కలిసి సాగేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, గులాం రసూల్, మోదుగుల బసవపున్నారెడ్డి, మస్తాన్‌వలి, ఎనుముల మురళీధర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, యువజన విభాగం రాష్ట్ర నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి, విద్యార్ధి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, రబ్బానీ, కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, మహిళలు పాల్గొన్నారు.

# 2026 లో ప్రజలకు లోటు లేకుండా నియోజక వర్గ అభివృద్ధి

## ఎమ్మెల్యే చదలవాడ కూటమిశ్రేణులు, అభిమానులతో నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట టిడిపి పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ని నియోజక వర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పలు అధికారులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల ఆనందోత్సా హల మధ్య భారీ కేక్ లు కట్ చేసి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రారంభించారు. అనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఏ లోటూ లేకుండా ప్రజలకు అభివృద్ధిని చేరువచేశామని, జాతీయ రహదారి బైపాస్ విస్తరణతోపాటు, పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చదలవాడ చెప్పారు. అమృత్ పథకం రెండు విడతల్లో భాగంగా పట్టణాభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నా మన్నారు. పదవులకోసం కూటమిశ్రేణుల ఆదుర్దా, ఆరాట పడాల్సిన పనిలేదని, పార్టీలకోసం క్రమశిక్షణతో పనిచేస్తూ, నిత్యం ప్రజల్లో ఉండేవారిని వెతుక్కుం టూ పదవులు వస్తాయన్నారు. ఓర్పు, సహనంతో ఉన్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు. చంద్రబాబు నాయకత్వం 10 ఏళ్లు ఉంటే, ప్రతి కార్యకర్త జీవితానికి విస్తృత ప్రయోజనం కలుగుతుం దన్నారు. కూటమిశ్రేణులు ప్రభుత్వ పనితీరు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టం, పవన్ కల్యాణ్ ఆలోచనల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళితే, రాష్ట్రంలో మరేపార్టీ బతికి బట్టకట్టద న్నారు. 2026 ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని అందించడంతో పాటు.. రాష్ట్ర ఆదాయం పెరిగి, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల కరపత్రాలు ఆవిష్కరణ

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్** :దుగ్గిరాల లోని జంపాల కాంప్లెక్స్ నందు దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల కరపత్రాలు. ను ఆవిష్కరించారు ఈ నెల 11న జంపాల కళ్యాణ మండపంలో దోస్త్ వన్ సేవ ట్రస్ట్ ,మణిపాల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 13న మండల గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్ ,కబాడీ ,క్రికెట్ పోటీలతో పాటుగా చిత్రలేఖన 0, క్విజ్ , వకృత్వ పోటీలు నిర్వహించ.ను న్నట్లు తెలిపారు . 14. న రైలు పేటలో భోగిమంటలు కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో పాటుగా మహిళలకు రంగవల్లులు వంటల పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులతో పాటుగా మెమొంటాలను అందించినట్లు తెలిపారు .కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు ,ఇన్సాన్ గ్యాస్ అధినేత గద్దె అనసూయ, కె జోగేంద్ర ప్రసాద్ ,ఏఎంసీ మాజీ చైర్మన్ కొండపనేని చటర్జీ ,సర్పంచి బి ఖుషి భాయ్ ,ఎన్ఆర్ఐ పీ4 సభ్యులు జంపాల సుబ్బారావు ,దోస్త్ సభ్యులు గద్దె వాసు, చుండూరు ఉమామ హేశ్వరరావు ,వల్లూరు నరసింహారావు పఠాన్ జున్ను ఖాన్, ఏ వెంకటరావు, పి హర్ష ,పి రవి, కే గిరిధర్ ,కే రవీంద్ర ,బి బాలు ,పి గణేష్ ఉన్నం బాబురావు ,గ్రామస్తులు దోస్త్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .తదనంతరం రైలుపేట చేరుకుని రైలుపేట లో గల అన్నా క్యాంటీన్ వద్ద కేకును కట్ చేసి పంపిణీ చేశారు.



# ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన రవి, ఫీ స్వీట్స్ అధినేత సయ్యద్. బాజీ

**పొన్నూరు, మేజర్ న్యూస్** పొన్నూరు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త రవి ఫీ స్వీట్స్ అధినేత సయ్యద్. బాజీ గురువారం స్థానిక శాసనసభ్యులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాల నరేంద్ర కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం బాషా తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు సారధ్యంలో రాష్టం సుభిక్షం

## రాష్ట్ర, నియోజకవర్గ, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఎమ్మెల్యే కన్నా.



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని మాజీ మంత్రి,శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా నాయకులు ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. వారికి తినిపించి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని,, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గత 18 నెలలుగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ వచ్చామని,ఈ ఏడాదిలో కూడా సంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగుతుందన్నారు. పేదరికంలేని సమాజం, సంపద సృష్టే లక్ష్యమన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు మహిళలు పాల్గొని కన్నాకు శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్చాలు అందించి శాలువాలు కప్పి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఎంపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్** :నరసరావుపేట పట్టణంలోని, ఎన్జిఓస్ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ని నియోజకవర్గంలోని కూటమి నాయకులు కార్యకర్తలు మరియు పోలీస్ అధికారులు ఎంపీ ని కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి నాయకులతో కలిసి నూతన సంవత్సర భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 2026వ సంవత్సరం మీ అందరికీ మంచి జరగాలని, మీరు, మీ కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఆనందంగా గడపాలని, భగవంతుని ప్రార్ధిస్తు న్నానని, ముఖ్యంగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలనీ,రైతు ,రైతు కూలీలు సంతోషంగా ఉండాలనీ, వ్యాపార వర్గాలు, విద్యార్థులు ,అన్ని సామాజిక వర్గాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ ,బడుగు ,బలహీన వర్గాల వారందరి జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని, పల్నాడు జిల్లా మరియు నరసరావుపేట ప్రాంతమంతా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిఎంసి కార్మికుల ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో నూతన సంవత్సర వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గాంధీ పార్క్ లో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులుమూడి మధుబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం సూపరిండెంటింగ్ ఇంజనీర్ సుందరరామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య హాజ రయ్యారు. ఈ సందర్భంగా సుందర్ రామిరెడ్డి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి మన గుంటూరు నగరానికి, అధికా రులకు, కమిషనర్ కి మేయర్ కి మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగు లకు సూచించారు. వెంకట కృష్ణయ్య మాట్లాడు తూ ఉద్యోగులందరూ శక్తివంచన లేకుండా పనిచేయాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే వెంటనే ఇబ్బందులను సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అందరికీ తెలియజేస్తూ సూపర్ండేంటింగ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులంద రికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కమిటీ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి ప్రేమ్ చంద్, ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటి బాబు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా ప్రధాన కార్యదర్శి ప్రేమలత, అశోక్, చిన్నారావు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లా కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వినుకొండ మేజర న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలునూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. గజమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర అభినందనలు తెలియజేశారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ సందడి నెలకొంది.

## యుటియఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోనూతన సంవత్సరం పురస్కరించుకొని యుటిఎఫ్ క్యాలెండర్ ను పిడుగురాళ్ల మండల విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ , రెవెన్యూ అధికారులకు, పుర ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి జి విజయ సారధి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాసిం పీరా , రాష్ట్ర సౌహార్ద ప్రతినిధి షేక్ జమాల్, జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు, పిడుగురాళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ మరియదాసు, కె వి ఎస్ ఎన్ ప్రసాద్, యూటీఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసినశెట్టుపల్లి పూర్ణవైయస్ఆర్ సిపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పరిష్కరించుకొని శెట్టుపల్లి పూర్ణ వైయస్ఆర్ సిపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ గురువారం రోజు ప్రజా నేత మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కి హృదయపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ భేటీలో నియోజకవర్గ రాజకీయ పరిణామాలు, అభివృద్ధి అంశాలు ప్రజల సమస్యలపై చర్చ జరిగినట్లు సమాచారం. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కాసు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారు, రావులపల్లి చిరంజీవి వైయస్ఆర్ సిపి పిడుగురాళ్ల టౌన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మక్కెన శివ గురవయ్య రజక పిడుగురాళ్ల మండల వైసీపీ నాయకుడు జానపాడు 13వ వార్డు మెంబర్, పొట్టసిరి సుబ్బారావు, రజక , గరికపాటి బుల్లబ్బాయి రజక తదితర కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీ పెమ్మసానికి శుభాకాంక్షలు తెలిపిన కల్లూరి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ను టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు తో కలిసి ఎంపీకి పూల బొకే అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రత్తిపాడు టిడిపి నాయకులు గింజుపల్లి వెంకటేశ్వ రరావు కూడా ఎంపీ ని కలిసిన వారిలో ఉన్నారు.

# చీఫ్ విప్ జీవి నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**వినుకొండ మేజర్ న్యూస్:** జీవిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలునూతన సంవత్సరం 2026 సందర్భంగా గురువారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నివాసం సందడిగా మారింది. ఉదయం వినుకొండ పట్టణంలోని శ్రీ ప్రసన్న రామలింగేశ్వర స్వామి ( పాత శివాలయం)లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నివాసానికి చేరుకోగానే ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు బారులు తీరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు వేలాధిగా తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పల్నాడు జిల్లా వివిధ శాఖల అధికారులతో పాటు, వినుకొండ నియోజకవర్గ రెవిన్యూ తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అటవీ శాఖ, వినుకొండ మునిసిపల్ శాఖ, ఎన్ఎస్పి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ వివిధ శాఖల అధికారులతో వినుకొండ పట్టణ, రూరల్ సీఐలు, ఎస్సైలు సిబ్బంది చీఫ్ ఇప్పు జీవి ఆంజనేయులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వినుకొండ పట్టణంలోని డాల్మిల్, ఫర్టిలైజర్స్, మెడికల్స్, కిరాణా మర్చంట్, కూరగాయల మార్కెట్, వస్త్ర వ్యాపార, వాణిజ్య వ్యాపార అసోసియేషన్ల సభ్యులందరూ చీఫ్ విప్పు జీవి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వినుకొండ బారసోసియేషన్ న్యాయవాదులు, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు జీవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు వేలాది సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ 2026 సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన మనసారా అభిలాషించారు. ఏడాది ప్రజలు సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరారు. సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం శక్తి వచ్చిన లేకుండా పనిచేస్తున్న నియోజకవర్గ అధికార యంత్రాంగానికి ఆయన అభినందనలు తెలిపారు. తనపై ఎంత అభిమానంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలతో పాటు అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చీఫ్ విప్ జీవి ఆంజనేయులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజానీకానికి కార్యాలయ సిబ్బంది మిఠాయిలు అందజేశారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ కి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ 12వ లైన్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు నాగశ్రీను రాయల్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చీఫ్ విప్ కార్యాలయంలో జీవి ఆంజనేయులు కి నాగశ్రీను రాయల్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జీవీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, నాగశ్రీను రాయల్ ని శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలతో కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. నాగ శ్రీను ర మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, నియోజకవర్గ ప్రజలందరికీ ఈ నూతన సంవత్సరం లో సుఖసంతోషాలు కలగాలని,చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలి అని ఆకాంక్షించారు.

## మండల గ్రామాల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .బుధవారం రాత్రి కేకులు కట్ చేసి 20 26 సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ జబీన్,ఎంపీడీవో ఏ శ్రీనివాసరావుకు అధికారులు పుష్పగుచ్చాలు పండ్లు స్వీట్స్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో ఐ సునీత కేకును కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,కార్యాలయ ఏవో చంద్రమోహన్ ,డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ ,ఏపీవో మధుబాల, ఎంపీటీసీ చిలువూరు మరియ రోజమ్మ మైనార్టీ నాయకులు ఎండి నిజాముద్దీన్ ,పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దుగ్గిరాల గ్రామ సర్పంచి బాణా వత్ ఖుషి భాయ్ కేకును కట్ చేసి సచివాలయ సిబ్బందికి ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు .కార్యక్రమంలో ఎన్నారై జంపాల సుబ్బారావు, వల్లూరు నరసింహారావు, గద్దె వాసు, పఠాన్ జున్ను ఖాన్ ,పి రవి, పి హర్ష, బి బాలు ,సచివాలయ సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కాలేజిలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలియచే శారు. ఈ వేడుకలలలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రారంభంలోనే ప్రతి ఒక్కరు ఒక నూతన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, ఆ లక్ష్యాన్ని సమర్ధవంతంగా సాధించుకునేందుకు నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. గత సంవత్సరపు జ్ఞాపకాలను పంచుకుని, బోధన మరియు బోధనేతర సిబ్బందికి నూతన సంవత్స రపు శుభాకాంక్షలు తెలియజేసారు. కళాశాల ఉద్యోగుల్లో సామరస్యాన్ని పెంపొందించి, కుటుంబ పండుగలా ప్రతి సంవత్సరం మొదటి తేదిన కళాశాల ఉద్యోగులతో కలసి నూతన సంవత్సరం వేడుకలను జరుపుకోవడం హర్షించదగ్గ విషయమని సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. కళాశాల చైర్మన్ షేక్ మీరవాలి చే నూతన సంవత్స రపు కేకును కట్ చేయించి, కళాశా లలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ నూతన సంవత్సరపు వేడుకలలో కళాశాల కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, కళాశాలలోని అన్ని డిపార్ట్మెంట్ల విభాగాదిపతులు, భోదన మరియు భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు



- కేరింతలు, నృత్యాలతో స్వాగతం పలికిన యువత
- పల్లెల్లో నూతన సంవత్సర రంగవల్లుల సందడి
- ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ సంఘాలు
- కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** 2025 కు వీడ్కోలుతో... 2026కు స్వాగతం పలుకుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి ప్రజల స్వాగతం పలిచారు. అర్ధరాత్రి వరకూ నృత్యాలతో సందడి చేసిన యువత అర్ధరాత్రి 12 గంటలు దాటాక కేకులు కోసి కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలిపారు. కొత్త ఏడాదికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. టపాసుల మోతలు, కేక్ కటింగ్‌లు, డీజే శబ్దాల మధ్య 'హ్యాపీ న్యూఇయర్' అంటూ హోరెత్తించారు. కళాశాలల్లో యువతీ, యువకులు నృత్యాలతో కేరింతలు కొట్టారు. నగరాలు, పట్టణాలు మొదలుకొని గ్రామాల్లోని ప్రజలు వీధుల్లోకి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

## గ్రామాల్లో రంగవల్లులతో స్వాగతం పలికి...



యువత ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. యువతీ యువకులు నృత్యాలు, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ వీధుల్లో చిన్నారులు, మహిళలు సందడి చేశారు. మహిళలు రంగవల్లులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. వీధులన్నీ రంగులతో కళకళలాడాయి. 2026 సంఖ్య వచ్చేలా చేసి ముగ్గులు ఆకర్షించాయి. పల్లెలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

## ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవ మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి అర్ధరాత్రి వరకు ఆరాధన జరిగాయి 12 గంటల తర్వాత కేక్ కట్ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొత్త ఏడాదిలో గ్రామాలు,, జిల్లాలు,రాష్ట్రం, ప్రజలు ప్రశాంతంగా ప్రేమ, కరుణ, తో ఒకరినొకరు ప్రేమించుకుంటూ, ప్రశాంతంగా జీవనం సాగించాలని సంఘ కాపరులు సందేశం ఇచ్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ వార్డు సచివాలయంలోనూ అధికారులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. కేకులు కట్ చేసుకుని తినిపించుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉన్నతాధికారులకు పండ్లు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కారోత్సవం కావాలి : ఎం. రాధాకృష్ణ



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడు లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ 2026లో ప్రజల పక్షాన పోరాడి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. నియోజకవర్గ రాజకీయాల్లో యడ్లపాడు మండలం కీలకమని, త్వరలోనే ఇక్కడ పార్టీ కార్యాలయాన్ని నిర్మించి పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు. రైతు కూలీలు, కార్మికులు, యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాగి నరసింహారావు, సాగి మల్లికార్జునరావు, షేక్ బాజీ, కళ్యాణం రాఘవయ్య, చేరెడ్డి శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరుమామిళ్ల మధుబాబుకు జూలకంటి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కారంపూడి మేజర్ న్యూస్ :** చిరుమామిళ్ల మధుబాబుకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిరుమామిళ్ల మధుబాబు కూడా జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పరస్పర అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చిరుమామిళ్ల మధుబాబు తనకు పూడా చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

- నియోజవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు
- వైయస్సార్సీపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నియోజవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ఈ ఏడాది అష్టైశ్వర్యాలతో ప్రశాంత వాతావరణం ఉండాలని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవ్ రెడ్డి అన్నారు. గురువారంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శ్రేణులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.మరి కొంతమంది పుస్తకాలు, పెన్నులు తీసుకొని వచ్చి తమ తమ అభిమానాన్ని చాటుకున్నారు. జై జగన్,జై గజ్జల అంటూ నినాదాలు చేశారు. నాయకులందరినీ సమన్వయకర్త పేరుపేరునా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# సూర్యశిల్పశాలలో నూతన సంవత్సర వేడుకలు



**తెనాలి మేజర్ న్యూస్ :** వహాబ్ రోడ్ లోని సూర్య శిల్పశా లో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సూర్య శిల్ప శాల అధినేత శిల్పకళారత్న కాటూరి వెంకటేశ్వరరావు, కొండమ్మ దంపతులు కేక్ కటింగ్ చేశారు. అనంతరం సూర్య శిల్ప శాల సిబ్బందిని 70 మందిని కాటూరి దంపతులు సత్కరించారు. ప్రతి ఏడాది రూ ఆనవాయితీగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో సూర్య శిల్ప శాల సిబ్బంది కరిముల్లా, రవి, శ్రీను, వీరేంద్ర, కృష్ణారెడ్డి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాజరుపేట తిరుపతమ్మ దేవాలయం నిర్వాహకులు మునగ మహేష్ కుమారులు నరసింహ, సాంబయ్యలు గజమాలతో కాటూరి వేంకటేశ్వరరావును సత్కరించారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లా టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాం యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాతగుంటూరు మేజర్ న్యూస్ :** ఈరోజు స్థానిక గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గారి ఆఫీస్ నందు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఉమ్మడి గుంటూరు జిల్లా ఉద్యోగస్తుల క్యాలెండర్ని ఎమ్మెల్యే గల్లా మాధవి గారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగినది గల్లా మాధవి గారు మాట్లాడుతూ ఉద్యోగస్తులందరూ కష్టపడి బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మరియు సమాజంలో క్షయ వ్యాధి లేకుండా చేసేందుకు కృషి చేయాలని తెలియజేసినారు ఉమ్మడి గుంటూరు జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ కొలికపూడి రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరంలో యూనియన్ తరపున ఉద్యోగస్తులకు మేలు జరిగిందని ఈ సంవత్సరం కూడా ఉద్యోగస్తుల పక్షాన పోరాడుతామని, క్షయ వ్యాధి నిర్మూలలో తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ఉద్యోగస్తుల యూనియన్ సభ్యులు చాందిని, నాగజ్యోతి, స్వరూప, ముత్యాలరావు, రాజశేఖర్, బషీర్, కృష్ణప్రియ, పావని, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం డ్రాప్ బాక్సులు ఏర్పాటు



**తెనాలి మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు సంకల్పం పేరుతో మండల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో డ్రాప్ బాక్స్ లను ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఆనంద్ తెలిపారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని విద్యార్థులు లెటర్ రూపంలో వ్రాసి డ్రాప్ బాక్స్ లో వేయాలని ఆయన కోరారు. సమాచారాన్ని అందించిన విద్యార్థుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇటీవలి కాలంలో కొంతమంది కాలేజీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులై, వాటికి బానిసలై, తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని, కొన్నిసార్లు నేర కేసుల్లో కూడా ఇరుక్కొంటున్నారని పోలీసు వారు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, తెనాలి డీఎస్పీ జనార్దనరావు, రూరల్ సీఐ నాయబ్ రసూల్ ఆదేశాలకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యం మాదక ద్రవ్యాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు.

# సాయి బాబాకు ఇత్తడి కిరీటం బహూకరణ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు శివారు జాతీయ రహదారి బొంతపాడు సమీపంలోని శ్రీ గణపతి శ్రీ దత్తాత్రేయ సమేత శిరిడి సాయి మందిరం లో సాయిబాబాకు ప్రసాదరావు మాధవి దంపతులు ఇత్తడి కిరీటం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జొన్నవిత్తుల ఫణిశంకర శాస్త్రిప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## ఈ నెల3 నుండి కేఎల్ యులో సౌత్ జోన్ ఆలిండియా అంతర్ యూనివర్శిటీల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్




**మంగళగిరి, మేజర్ న్యూస్:** వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీలో ఈ నెల 3 నుండి 5 వరకు సౌత్ జోన్ ఆలిండియా అంతర్ యూనివర్శిటీల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు కెఎల్ యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ గురువారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయ ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కె ఎల్ యూనివర్సిటీ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్, ఐక్యు ఎసి డీన్ డాక్టర్ రామకృష్ణలతో కలిసి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 128 విశ్వవిద్యాలమాల నుండి సుమారు 900 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాఫ్ డైరెక్టర్ ఎ.రవి నాయుడు, గౌరవ అతిథిగా పున్నయ్య చౌదరి, ఎన్టీఆర్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కోటేశ్వరరావులు పాల్గొంటారని తెలిపారు. కె ఎల్ యూనివర్సిటీ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సౌత్ జోన్ ఆలిండియా అంతర్ యూనివర్శిటీల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలతో పాటు అఖిల భారత స్థాయి పోటీలు జరగడం కేఎల్ యూనివర్శిటీకి గర్వకారణమని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు వస్తున్న క్రీడాకారులకు అన్ని వసతులతో కూడిన అంతర్జాతీయ ప్రమాణాల ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు విశ్వవిద్యాలయం తరపున వసతి, భోజనం, వైద్య సదుపాయాలు కల్పించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ పోటీల ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి మరింత పెరుగుతుందని, జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫ్రెండ్లీ పోలీస్ మాటల్లో కాదు.. చేతల్లోనూ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజలలో ఉంటూ నిరంతరం సమాజ పర్యవేక్షణ లో ఒడిదుడుకులతో విధి నిర్వహణ చేసే పోలీసులకు నూతన సంవత్సరం రోజున కూడా తమ కుటుంబానికి దూరంగా ప్రజలతో మమేకం అవుతూ..విధి నిర్వహణలో నిమగ్నమై ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గుడి,చర్చీల దగ్గర అనునిత్యం పహారా గా ఉంటూ ఎటువంటి అలజడలు జరగకుండా ప్రజలకు రక్షణ గా నిలిచి ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. నూతన సంవత్సర వేడుకలలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించటంలో కీలక పాత్ర వహించిన పిడుగురాళ్ల పోలీసులకు పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సోదరులకు 2026వ నూతన సంవత్సర శు భాకాంక్షలను పిల్లలు తెలిపిన వెంటనే వారు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఫ్రండ్లి పోలీస్ లాగా వారితో నూతన సంవత్సరం ఫోటో లు దిగడంతో చిన్నారుల ఆనందానికి అవధులు లేవు. తమతో పోలీసులు ఎంతో ఆప్యాయంగా మాట్లాడి ఫోటోలు దిగటం పట్ల పిల్లల మొహంలో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఇది చూసిన పట్టణ ప్రజలు ఇది కదా..పిడుగురాళ్ల పట్టణ ఫ్రండ్లి పోలీసులు అనుకున్నారు.

## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** విజయవాడ రాజ్ భవన్ లో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి దేవాలయ విశేషాలు గురించి వివరించి వారిని దేవాలయానికి ఆహ్వానించారు.పంచారామ క్షేత్రంలో ప్రధమమైన శ్రీ అమరేశ్వర స్వామి ఆలయం విశిష్టత గురించి వివరించారు.

# శ్రీ పత్తి చెట్ల శ్రీ లక్ష్మీ అమ్మవారి 19వ తిరుణాల మహోత్సవం

- భారీగా హాజరైన జన సందోహం
- కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వీరంకి శంకర్ గౌడ్,వీరంకి వీరబాబు స్వామి

**కోసూరు మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, క్రోసూరు మండలం, విప్పర్ల గ్రామంలో శ్రీ నిదానంపాటి పత్తి చెట్ల శ్రీ లక్ష్మీ అమ్మవారి 19వ తిరుణాల మహోత్సవం నూతన సంవత్సరం సందర్భంగా వీరంకి శంకర్ గౌడ్, వీరంకి వీరబాబు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం నందు, ముఖ్య అతిథులుగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మెంబర్ శ్రీ స్వామి వాసుదేవానంద సరస్వతి మహారాజు వారు, శ్రీ శంకరాచార్య పరంపర గత శ్రీ బ్రహ్మానంద ఆశ్రమం వారు,శ్రీ బ్రహ్మానంద సరస్వతి జీ మహారాజ్ హిందూ ధర్మ రక్షా ఫౌండర్ చికోటి ప్రవీణ్ కుమార్, భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్, పల్నాడు జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ యామ మురళి గౌడ్, ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం గురువారం ఉదయం పూజా కార్యక్రమం నిర్వహించారు. గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, ఆంజనేయ హోమం, సుదర్శన హోమం, నా నరసింహుని హోమం, మహా గౌరీ హోమం, సరస్వతీ హోమం, ఆంజనేయ హోమం శ్రీ పరాశనం రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగినవి. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాము భవాని నాట్య బృందం వారిచే అమ్మవారి వేషధారణ, కోలాట ప్రదర్శన, జానపదం నృత్య ప్రదర్శనలు, అనంతరం సుప్రసిద్ధ జానపద గాయని పరిమళ సీతక్క బృందం రేలారే రేలారే జానపద గేయాలు, అంతర్జాతీయ కళాకారుడు భారతి కళా సమితి, డప్పుల సమాజం చాటర్ గడ్డ శ్రీనివాసుడు (గానగంధర్వుడు) చల్లపల్లి వారిచే డప్పుల కార్యక్రమం శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం ఒంగోలు వారిచే హరికథ కార్యక్రమం భక్తులను తన్మయం చేసింది. సాయంత్రం 6 గంటలకు గ్రామ భక్తులు ఆడపడుచులు సే గ్రామ దేవతల బోనాల ఊరేగింపు అమ్మవారి కుంకుమబండి వేషాధరణ మేళతాళాలతో బయలుదేరి అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినారు. భక్తులు అమ్మవారి జన్మదిన వేడుకలను సందర్శించి వినోద కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినారు. గ్రామ పెద్దలు భక్తుల సహాయ సహకారాలతో కార్యక్రమం విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన పెద్దలకు, నాయకులకు, గ్రామ వాసులకు, అలాగే ఎంతో దూరం నుంచి వచ్చిన ఆప్తులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు కార్యక్రమం నిర్వాహకులకు,వీరంకి శంకర్ గౌడ్, వీరంకి వీరబాబు, లు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఏపీ సచివాలయం మార్గంలో గ్యాస్ లారీలు

- ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలను నిషేధించాలి
- వాహనాల క్రమబద్ధీకరణకు యర్రబాలెం, కృష్ణాయ పాలెం కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమించాలి
- మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ సచివాలయం మార్గం లో రాకపోకలు సాగిస్తున్న ఆయిల్ ట్యాంకర్లు, గ్యాస్ లారీలను పూర్తిగా నిషేధించాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం, కృష్ణాయ పాలెం ప్రజలు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి ఏపీ సచివాలయం మార్గం యర్రబాలెం, కృష్ణాయ పాలెం మీదుగా నిత్యం వందలాది లారీలు నిర్మాణ సామాగ్రిని తరలించేందుకు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇక వివిధ యూనివర్సిటీలు, ప్రైవేటు కళాశాలలు, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వందలాది బస్సులు, ఆటోలు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ఇసుక ,మట్టి లారీల సంగతి ఇక చెప్పనవసరం లేదు. పగలు రాత్రి అనే తేడా లేకుండా వందలాది ఇసుక, మట్టి ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఏపీ సచివాలయానికి ఇదే మార్గంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ తమ వాహనాల్లో నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతిరోజు వేలాది వాహనాల రాకపోకల కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక భారీ లారీల రాకపోకల కారణంగా ఏపీ సచివాలయ మార్గం గుంతల మయంగా మారింది. రాత్రి వేళలో తరచూ వాహనదారులు అదుపుతప్పి పడిపోయి గాయాల భారిన పడుతున్నారు. ఇక గత కొంతకాలం నుంచి ఏపీ సచివాలయ మార్గంలో వందలాది గ్యాస్ లారీలు, ఆయిల్ ట్యాంకర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ లారీల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవిస్తుందోనని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఏపీ సచివాలయం మార్గం గుండా గ్యాస్ లారీలు, ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలను పూర్తిగా నిషేధించడంతోపాటు ఇతర వాహనాల రాకపోకలను క్రమబద్ధీ కరించేందుకు ఆయా గ్రామాల కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు.


# మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దామర్ల రాజుకు ఆత్మీయ సత్కారం

**మంగళగిరి,మేజర్ న్యూస్:**మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ సభ్యులు దామర్ల శివవెంకటరాజు తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సత్కారం చేశారు. షరాఫ్ బజారులో గల మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నాదుల వరప్రసాదరావు (మణి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పణిదపు వీరాస్వామి, కార్యదర్శి రావెల శివసత్యనారాయణ, కోశాధికారి వూట్ల పెదసుబ్బారావు, కార్యనిర్వాహక సభ్యులు దామర్ల చక్రవర్తి, మునగాల సీతారామస్వామి, నీలి నాగమల్లేశ్వరరావు, కొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నాదుల మణి మాట్లాడుతూ తమ అసోసియేషన్ సభ్యుడైన దామర్ల శివవెంకటరాజు గతంలో మంగళగిరి మున్సిపల్ కౌన్సిలర్ గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, టీడీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా సేవలందించారని, తాజాగా టీడీపీ గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమితులు కావడంపై హర్షం వ్యక్తంచేశారు. వీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ అసోసియేషన్ నుంచి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మున్సిపల్ చైర్మన్ గా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, అలాగే, మంత్రిగానూ సేవలందించారని తెలిపారు. తమ అసోసియేషన్ సభ్యులు పలువురు వివిధ పదవులు నిర్వర్తించారని గుర్తుచేశారు. అనంతరం సన్మాన గ్రహీత దామర్ల రాజు మాట్లాడుతూ 1954లో నమోదైన మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండడం ఎంతో సంతోషంగా వుందని, ఈ రోజు తనకు జరిగిన సన్మానానికి అసోసియేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** వైసీపీ గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, విజయాలు, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన కష్టాలు, సవాళ్లు కొత్త సంవత్సరంలో తొలగిపోయి, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని పేర్కొన్నారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, కష్టానికి తగిన గిట్టుబాటు ధరలు లభించాలని, ఈ ఏడాది అయినా యూరియా కొరత సమస్యలు పూర్తిగా తొలగాలని కాసు ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడాలని, వారి కలలు సాకారం కావాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, వారి భద్రత, గౌరవం కాపాడబడాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతానని తెలిపారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం బాధాకరమని తెలిపారు. కనీసం ఈ ఏడాది అయినా ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని భగవంతున్ని కాసు ప్రార్థించారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి- అంబటి మురళీకృష్ణ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు గురువారం నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా పెదకాకాని లో వేంచేసి ఉన్న సయ్యద్ బాజీ షహీద్ ఔలియా దర్గాలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో భాగంగా కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అంటే మరల ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే విధంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పాటుపడాలని కోరారు. పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత మంచి జరగాలంటే సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యపడుతుందని ప్రజలు జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని ప్రస్తుతం ప్రజల్లో అంతులేని అసంతృప్తి నెలకొందని తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆగిపోయిన ప్రజా సంక్షేమ పథకాలన్నీ పున' ప్రారంభిస్తామని పేర్కొన్నారు పెదకాకాని గ్రామ సర్పంచ్ స్వరూప రాణి మాట్లాడుతూ భవిష్యత్తు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేనని బడుగు బలహీన వర్గాలకు రైతన్నలకు యువతకు తగిన న్యాయం జరగాలంటే ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తాడిపోయిన వేణు కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుంకర కృష్ణారెడ్డి ఆలపాటి రాఘవ గోళ్ళ శ్యాముఖర్జీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ఆక్టోపస్ బృందం కీలక పాత్ర ఐ జి పి సిహెచ్ శ్రీకాంత్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో ఆక్టోపస్ బృందం కీలక పాత్ర పోషిస్తోందనిఐ జి పి సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. తాడేపల్లి వడ్డేశ్వరం లోని అక్టోపస్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐజిపి శ్రీకాంత్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో మరింత క్రమశిక్షణతో, అంకిత భావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన కమాండోలు, అధికారులకు ఐజిపి చేతుల మీదుగా పతకాలు,ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ జి పి సెంథిల్ కుమార్, అడిషనల్ ఎస్పీ రామచంద్రమూర్తి ఓ పాటు పలువురు డిఎస్పీలు, ఆర్ఎస్ఐలు, ఆక్టోపస్ కమాండోలు,సిబ్బంది పాల్గొన్నారు.





## ఎంపీపీ అంజమ్మ ను సన్మానించిన ఎంపీడీవో విష్ణు చిరంజీవి



**మాచవరం , మేజర్ న్యూస్:** మాచవరం మండలం ఎంపీపీ కొక్కెర అంజమ్మ ను గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ విష్ణు చిరంజీవి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేశారు ఈ సందర్భంగా ఎంపీపీ అంజమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీగా అంజమ్మ బాధ్యతలు చేపట్టిన తర్వాత నూతన సంవత్సరములో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కార్యాలయం సిబ్బంది ఎంపీపీ కి నూతన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వై సి . యం.పి.పి . సి. హెచ్. లక్ష్మయ్య, డిప్యూటీ యం.పి.డి.వో . ప్రసాద్, సూపర్నెంట్ ప్రసాద్ , రత్తయ్య ఉషారాణి , కార్యాలయం సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సెక్రటరీ ప్రద్యుమ్నను కలిసిన నగర కమిషనర్ పులి

**గుంటూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సెక్రటరీ ప్రద్యుమ్న , పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఏపీ సి ఆర్ డిఏ కమిషనర్ కె. కన్నబాబుకి గురువారం మొక్కని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు.







# అభివృద్ధి సంక్షేమంతోనే ముందుకు సాగుతాం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు కోరుకున్న అభివృద్ధి సంక్షేమంతోనే నూతన సంవత్సరంలో ముందుకు సాగుతామని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు గురువారం నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఏ ఆకాంక్షతో కూటమి ప్రభుత్వానికి తిరుగులేని మెజార్టీని ఇచ్చి అధికారం కట్టబెట్టారో వారి ఆలోచనలు అనుగుణంగా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు ప్రస్తుత తరానికే కాకుండా భవిష్యత్ తరాలను కూడా ఉపయోగపడే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని నూతన సంవత్సరంలో ముందుకు సాగుతామని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో తొలిసారి ప్రవేశపెట్టిన డిజిటల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మంచి స్పందన వస్తుందని నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను నేరుగా శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చి దాని పరిష్కార స్థితిగతులను కూడా తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రజలకు మరింత చేరువయే కార్యక్రమాలను వినూత్నంగా ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు పెదకాకాని శివాలయం డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ వేద పండితులతో కలిసి ధూళిపాల నరేంద్ర కుమార్ కు వేద ఆశీర్వచనం చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర బీసీ నాయకులు దర్శి భాస్కరరావు పెదకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ పెదకాకాని తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరు పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ ఆలపాటి సత్యనారాయణ షేక్ ఇస్మాయిల్ దుద్దుకూరి బూసి బాబు కర్ణాటక శ్రీనివాసరావు రాజేష్ విన్నకోట పూర్ణచంద్రరావు కూరపాటి సరస్వతి లింగుంట సాల్మన్ రాజ్ పెండ్యాల సురేష్ తదితరులు ఉన్నారు.



## సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలి

**కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన : అంబటి మురళీకృష్ణ**



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం ఇటికంపాడు రోడ్డులో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పొన్నూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అంటే మరల ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం పొన్నూరు నియోజకవర్గ ప్రజలందరికీ శుభప్రదంగా, విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చింతలపూడి. మురళీకృష్ణ, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు షేక్. నాజర్, మండల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు రుద్రపాటి. ఆదిశేషులు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు అంబటి. వెంకటేశ్వరరావు వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు స్థానిక శాసనసభ్యులు చైర్మన్ దూళిపాల నరేంద్ర కుమార్ ను, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**పుస్తకాలను నరసరావు పేట లైబ్రరీకి, వసతి గృహాల విద్యార్థులకు అందజేత జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**త్రికోటేశ్వరుని దర్శించుకున్న జిల్లా కలెక్టర్**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు అధికారులు పోలీస్ సిబ్బంది జిల్లా కలెక్టర్ ని కలిసి పుష్పగుచ్ఛాలకు బదులుగా పుస్తకాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్క అధికారు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మొత్తం 1300 నోటు పుస్తకాలు, మరియు డిక్షనరీలు, పెదబాల శిక్ష, పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే వివిధ రకాల స్టడీ మెటీరియల్స్ వంటి పుస్తకాలను అందించిన జిల్లా అధికారులను అభినందించారు. ఈ పుస్తకాలను నరసరావు పేట లైబ్రరీకి, వసతి గృహాల విద్యార్థులకు అందిస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా కోటప్పకొండ లోని త్రుకోటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం లు నిర్వహించారు.